# ఆదిలాబాద్-మంచిర్యాల



నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com

♦ నిర్మల్ ♦ కొమురంభీం ఆసిఫాబాద్



మంగళవారం 14 మే, 2024, పేజీలు 03


## తమ ఓటు హక్కును వినియోగించుకున్న కలెక్టర్,ఎస్పీ, రాజకీయ నాయకులు




**అదిలాబాద్ మే13 సూర్య మేజర్ న్యూస్.**

లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో సోమవారం,రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన లోక్ సభ ఎన్నికల్లో జిల్లా కేంద్రంలోని డైట్ కలాశాల పోలింగ్ కేంద్రం నంబర్ 261 లో జిల్లా కలెక్టర్ రాజర్షి షా,ఎస్పీ గౌస్ ఆలం,తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనంతరం సెల్ఫీ పాయింట్ వద్ద సెల్ఫి, దిగుతూ ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,ప్రతి పౌరునికి రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.ఆయన వెంట పలువురు జిల్లా నాయకులు ఉన్నారు. అదేవిధంగా పలువురు రాజకీయ ప్రముఖులు, నాయకులు,తమతమ సొంత గ్రామాలకు వెళ్లి ఓటు హక్కును వినియోగించుకున్నారు.బోథ్ నియోజకవర్గ ఎమ్మెల్యే అనిల్ జాదవ్, నేరడిగొండ మండలం రాజుర గ్రామంలో ఓటు హక్కును వినియోగించుకున్నారు.అదే విధంగా బీజేపీ పార్టీ ఎంపీ అభ్యర్థి గోడం నగేష్,తన సొంత గ్రామం జాతర్ల లో ఓటు వేశారు.అదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్, మాజీ ఎమ్మెల్యే జోగు రామన్న,తదితరులు ఓటు హక్కును వినియోగించుకున్నారు.

## ప్రతి ఒక్కరూ ఓటు హక్కుని వినియోగించుకోవాలి

### - కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి వెంకటేశ్ ధోత్రే



**ఆసిఫాబాద్ ప్రతినిధి 13 మే సూర్య మేజర్ న్యూస్**

ప్రజాస్వామ్య పండుగ రోజు అర్హతగల ప్రతి ఒక్కరూ ఓటువేసి ప్రజాస్వామ్యాన్ని గెలిపించాలని కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి వెంకటేశ్ ధోత్రే అన్నారు. ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని జనకాపూర్ హైస్కూల్ 198 పోలింగ్ స్టేషన్లో కలెక్టర్ ఓటు హక్కుని వినియోగించుకున్నార అనంతరం మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ దేశమంతా నిర్వహించుకుంటున్న ఓటు పర్వదినాన ప్రతి ఒక్కరూ ఓటు హక్కుని వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. గర్భిణులు, వృద్ధులకు ఇబ్బంది కలుగకుండా ప్రతి పోలింగ్ స్టేషన్లో అన్ని మౌలిక వసతులు, వీల్ చైర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సమస్యాత్మక ప్రాంతాల్లో పటిష్టమైన బందోబస్తుని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎవ్వరూ ఓటుని నిర్లక్ష్యం చేయొద్దని, ఒక్క ఓటు కూడా దేశ భవిష్యత్తుని నిర్ణయిస్తుందని అన్నారు. ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవాలంటే ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ఓటుని వినియోగించుకోవాలన్నారు. ఓటు అనేది సామాన్య ప్రజల స్వరమని.. పాలకులని ప్రశ్నించేందుకు తప్పకుండా ఓటు వేయాలని పిలుపునిచ్చారు. సాయంత్రంలోగా అందరూ తరలివచ్చి



ఓటు హక్కుని వినియోగించుకోవాలని కోరారు. పోలింగ్ కేంద్రాల్లో బందోబస్తు ఏర్పాట్లపై పోలీసులకు సూచనలు, సలహాలు చేశారు. ఓటర్లకు ఇబ్బంది కలుగకుండా చూడాలన్నారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రం వద్ద ఏర్పాట్లను, అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఓటింగ్ యంత్రాల్లో ఏవైనా ఇబ్బందులు తలెత్తితే వాటి స్థానంలో కొత్తవాటిని భర్తీ చేయాలని సూచించారు. అనంతరం కలెక్టర్ ఆదర్శ మహిళా పోలింగ్ కేంద్రాన్ని సందర్శించారు. పోలింగ్ సరళిపై పోలింగ్ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం మహిళా పోలింగ్ స్టేషను సందర్శించి పలు వసతులను పరిశీలించి తగు సూచనలు, సలహాలు చేశారు. రిసెప్షన్ కేంద్రాన్ని సందర్శించి ఎవ్వరికి ఎలాంటి ఇబ్బంది లేకుండా, వర్షం వచ్చినా కూడా ఇబ్బంది కలుగకుండా జలనిరోధిత టెంట్లు వేయించాలని అధికారులను ఆదేశించారు.

## జిల్లాలో ప్రశాంతంగా సాగిన పోలింగ్

### - జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్



**మంచిర్యాల ప్రతినిధి,మే13, సూర్య మేజర్ న్యూస్ :**

లోకసభ ఎన్నికలు-2024లో భాగంగా 002-పెద్దపల్లి (ఎస్.సి.) పార్లమెంట్ నియోజకర్గ పరిధిలోని జిల్లాలోని అసెంబ్లీ సెగ్మెంట్లలో ఈ నెల 13న ఉదయం 7 గం.ఎల నుండి సాయంత్రం 4 గం.ఎల వరకు జరిగిన పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసిందని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. జిల్లాలోని 002-చెన్నూర్ (ఎస్.సి.), 003-బెల్లంపల్లి (ఎస్.సి.), 004-మంచిర్యాల అసెంబ్లీ సెగ్మెంట్లలో 741 పోలింగ్ కేంద్రాలలో జరిగిన పోలింగ్ తీరును వెబ్కాస్టింగ్, సి.సి. టి.వి.ల ద్వారా పర్యవేక్షించడం జరిగిందని తెలిపారు.

### ఓటు హక్కు వినియోగించుకున్న జిల్లా పాలనాధికారి

లోక్సభ ఎన్నికలలో భాగంగా జిల్లాలోని 004-మంచిర్యాల నియోజకవర్గ పరిధిలో గల నస్పూర్ మున్సిపాలిటీలో ఏర్పాటు చేసిన 218 మోడల్ పోలింగ్ కేంద్రంలో జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా పాలనాధికారి బదావత్ సంతోష్ తన ఓటు హక్కును వినియోగించుకున్నారు.



## ఓటు వేయడం అనేది ప్రజలందరి బాధ్యత

### -జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్




**నిర్మల్ ప్రతినిధి,13మే,సూర్య మేజర్ న్యూస్**

ఓటు వేయడం ప్రజలందరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. సోమవారం నిర్మల్ పట్టణం ఈద్ గాంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రం నంబరు 252 25 లను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అక్కడ గల ఏర్పాటు పరిశీలించారు సంబంధించిన విషయాలను పోలింగ్ సిబ్బంది నుండి అడిగి తెలుసుకున్నారు. అక్కడ ఓటర్లకు ఏర్పాటు చేసిన సౌకర్యాలను పరిశీలించారు. అనంతరం నిర్మల్ మండలంలోని సిద్ధాపూర్ ప్రభుత్వ పాఠశాలోని 253 వ నంబర్ లో గల పోలింగ్ కేంద్రాన్ని ఆయన సందర్శించారు. అక్కడ పోలింగ్ సరళని పరిశీలించారు. విధుల్లో అప్రమత్తంగా ఉండాలని సిబ్బందికి సూచనలు జారీ చేశారు.



## బెల్లంపల్లిలో ప్రశాంతంగా పార్లమెంట్ ఎన్నికలు

### - పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ సరళిని అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే గడ్డం వినోద్ - పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన రామగుండం సీ పీ ఎం.శ్రీనివాస్



**బెల్లంపల్లి, మే 13, సూర్య మేజర్ న్యూస్:**

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలో సోమవారం పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. పట్టణంలో,మండలాల్లో ఉదయం 7 గంటలకు ఓటర్లు పోలింగ్ కేంద్రాల వద్దకు చేరుకున్నారు. ఉదయం 7 గంటల నుంచి 10 గంటల వరకు పోలింగ్ మంద కోడిగా సాగింది. పట్టణంలోని జెడ్పీ ఎస్ ఎస్ బజార్ ఏరియా హైస్కూల్ లో ఏర్పాటు చేసిన,99, 101 పోలింగ్ కేంద్రాల్లో మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఓటర్లు బారులు తీరారు. వికలాంగులు, వృద్దులను ఆటో రిక్షాల్లో పోలింగ్ కేంద్రాలకు ఎన్నికల సిబ్బంది చేర్చారు. బీ జే పీ కి,బీ ఆర్ ఎస్ పార్టీ లకు అక్కడక్కడ పోలింగ్ కేంద్రాల్లో ఏజెంట్లు కనిపించలేదు. పట్టణంలో ఉదయం 7 గంటలకే ఎమ్మెల్యే లు గడ్డం వినోద్, గడ్డం వివేక్ వెంకట స్వామి లు బెల్లంపల్లిలో పర్యటించి పలు పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఇక్కడ ఆక్కడ ఓటర్లను కలిసి ఓటింగ్ సరళిని అడిగి తెలుసుకున్నారు. ఓటు హక్కు వినియోగించుకోవాలని ఓటర్లకు సూసించారు. ఆతర్వాత పట్టణం లోని కాల్ టెక్స్ ఏరియాలోని సెంటీమేరి హైస్కూల్ లో108,109,49 పోలింగ్ కేంద్రాలను బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ పరిశీలించారు. వారివెంట పలువురు కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

### ఓటర్ల లో చైతన్యం పెరిగింది....

పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్ మాట్లాడుతూ గతంలో కంటే నేడు ఓటర్లలో చైతన్యం పెరిగిపోయిందని ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలని అభిప్రాయం నాటుకొని ఉందని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్ తెలిపారు. సోమవారం బెల్లంపల్లి పట్టణంలోని బజార్ ఏరియా స్కూల్లో పోలింగ్ కేంద్రాలను రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్ పరిశీలించారు. ఓటింగ్ సరళని అడిగి తెలుసుకున్నారు. 45 డిగ్రీల ఉష్ణో గ్రతలు ఉన్నప్పడికి ప్రజలు భయపడకుండా పెద్ద సంఖ్యలో ఓటు హక్కును వినియోగించుకోవడం అభినందనీయమన్నారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో పోలింగ్ సందర్భంగా ప్రజలకు ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పటిష్ట భద్రతను ఏర్పాటు చేయడంతో పాటు అనునిత్యం పోలీస్ ప్రజలకు అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మంచిర్యాల, పెద్దపల్లి జిల్లా ల పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసులు అంకితమై పనిచేయడం ప్రజల సహకారంతో నేడు ఓటింగ్ శాతం పెరిగిందన్నారు. ఆయన వెంట బెల్లంపల్లి ఏ సి పీ ఏ రవికుమార్, ఎస్బీ డి.ఎస్.పి రాఘవేందర్ రావు,బెల్లంపల్లి వన్ టౌన్ ,రూరల్,ఇన్స్ పెక్టర్లు ఎన్ దేవయ్య,అఫ్జలుద్దీన్ ,ఎస్సై లు డి రమేష్, ఏ సురేష్, బి రమేష్, గంగారాం, జి నరేష్ తదితరులు ఉన్నారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న ట్రాన్స్ జెండర్లు

**నిర్మల్ ,మే 13, సూర్య మేజర్ న్యూస్**

పార్లమెంటు ఎన్నికల్లో నిర్మల్ జిల్లా కేంద్రంలోని గాజుల్ పెట్లో గల పోలింగ్ కేంద్రంలో ట్రాన్స్ జెండర్లు ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు. ట్రాన్స్ జెండర్లకు ఎలాంటి గుర్తింపులు కార్డులు లేకపోవడంతో ఇటీవలే స్వీప్ ఆధ్వర్యంలో గుర్తింపు కార్డులను జిల్లా ఎన్నికల అధికారి ఆశిష్ సాంగ్వాన్ జారీ చేశారు. గుర్తింపు కార్డు ఆధారంగా వారు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకొని మిగతా వారికి ఆదర్శంగా నిలిచారు.



## ఓటు హక్కు వినియోగించుకున్న ఎమ్మెల్యే అనిల్ జాదవ్



**నేరడిగొండ, మే 13,సూర్య మేజర్ న్యూస్**

దేశమంతా జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా సోమవారం రోజున ఎమ్మెల్యే అనిల్ జాదవ్ స్వగ్రామం రాజు రా లో కుటుంబ సమేతంగా ఓటు హక్కు వినియోగించుకున్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ పార్లమెంట్ లో ప్రశ్నించే గొంతుకె ఓటు వేసినట్లు తెలిపారు.

## స్వంత గూటికి ప్రవీణ్ బాబు,అనంత రావు

### - కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సురేఖ ప్రేమ్ సాగర్ రావు

**కాసిపేట,ఏప్రిల్ 13 సూర్య మేజర్ న్యూస్**

కాసిపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల కృష్ణ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ మడావి తిరుమల ఆనంతరావు, భీరుకురి ప్రవీణ్ బాబు లు కాంగ్రెస్ పార్టీ లో చేరారు.వీరికి జిల్లా కాంగ్రెస్



పార్టీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ప్రేమ్ సాగర్ రావు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీ లో కి ఆహ్వానించారు. కార్యక్రమంలో ధర్మరావుపేట ఎంపిటిసి పార్వతి మల్లేష్,నాయకులు పాల్గొన్నారు.

## ఓటు వినియోగించుకోవడానికి బెంగళూరు నుంచి వచ్చిన లచ్చంపూర్ విద్యార్థి

**తలమడుగు,13మే,సూర్య మేజర్ న్యూస్ :**

ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అనేది ప్రజలకు దొరికిన ఓ వజ్రాయుధం లాంటిది గ్రామం నుంచి దేశ అభివృద్ధి వరకు మనం కోరుకునే నాయకున్ని ఎన్నుకోవడానికి దక్కిన అరుదైన గౌరవం కల్పించిన భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఆశయాలను ఆచరణలో పెడుతూ వారి అడుగుజాడల్లో నడుస్తున్న ఓ విద్యార్థి ఇతర రాష్ట్రమైన బెంగుళూరులో చదువుతున్న ఆమె ఓటు వేయడానికి సొంత గ్రామానికి రావడం జరిగింది. తలమడుగు మండలంలోని లచ్చంపూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ముల్కల గంగమ్మ రాజేశ్వర్ దంపతుల పెద్దమ్మాయి సుప్రియ బెంగళూరులో పీజీ చదువుతోంది ఓటు హక్కు పై ఉన్న గౌరవంతో ఆ హక్కును వినియోగించుకోవడానికి బెంగళూరు నుంచి స్వగ్రామమైన లచ్చంపూర్ గ్రామంలో వల్ల కుటుంబ సమేతంగా ఆమె ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవడం జరిగింది. ఎంతోమందికి ఆదర్శంగా నిలిచింది. ఓటు హక్కు అనేది ప్రజలకు దొరికిన అరుదైన గౌరవమని ఈ ఓటు హక్కు వజ్ర కవచం లాంటిదని దీని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆ విద్యార్థి సుప్రియ సూచించారు.



## ఎప్పటికప్పుడు ఓటింగ్ సరళిని పరిశీలించిన కలెక్టర్ రాజర్షి షా

**అదిలాబాద్ మే 13 సూర్య మేజర్ న్యూస్**

లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో సోమవారం జిల్లా వ్యాప్తంగా జరిగిన ఎన్నికల సరళిని అదిలాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గం పరిధిలో ఓటింగ్ సరళి, పోలింగ్ కేంద్రాల వద్ద పరిస్థితిని కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూమ్ నుండి ఓటింగ్ సరళిని అదిలాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గం పరిధిలో ఓటింగ్ సరళి, పోలింగ్ కేంద్రాల వద్ద పరిస్థితిని సాధారణ పరిశీలకులు రాజేంద్ర విజయ్, రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ రాజర్షి షా. రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీ గౌస్ ఆలం పరిశీలించారు. అనంతరం సిబ్బందిని ఓటింగ్ సరళి గురించి పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు. అంతకు ముందు పట్టణంలోని పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించి బందోబస్తు ఏర్పాట్లును పరిశీలించారు.సిబ్బందికి జిల్లా ఎస్పీ గౌష్ ఆలం సూచనలు చేశారు.

## ఓటు హక్కును వినియోగించుకున్న ట్రాన్స్ జెండర్స్



**అదిలాబాద్ మే 13 సూర్య మేజర్ న్యూస్**

లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో సోమవారం నిర్వహించిన లోక్ సభ ఎన్నికల్లో తమ ఓటు హక్కును, స్థానిక పిట్టల వాడ, రాం నగర్,వడ్డెర కాలని,ఉట్నూర్ కు చెందిన ట్రాన్స్ జెండర్స్ పోలింగ్ కేంద్రాలకు వెళ్లి స్వచ్ఛందంగా ఓటు హక్కును వినియోగించుకున్నారు.మాకు కూడా రాజ్యాంగం ఓటు వేసేందుకు హక్కును కలిపించిందని అన్నారు.

## పోలింగ్ కేంద్రం వద్ద బీజేపి, కాంగ్రెస్ పార్టీ నాయకుల వాగ్వాదం

### - కాషాయ రంగు కండువలతో ప్రచారం చేస్తున్నారని ఆరోపణ

**ఆదిలాబాద్ మే 13 సూర్య మేజర్ న్యూస్**

ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని డిగ్రీ కలశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రం వద్ద కాంగ్రెస్,బీజేపీ నాయకుల మధ్య సోమవారం వాగ్వాదం చోటు చేసుకుంది. కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ కంది శ్రీనివాస్ రెడ్డి సతీమణి మౌన రెడ్డి ఆ పార్టీ మద్దతుదారులు, సిపిఐ జిల్లా నాయకురాలు ముడుపు నలిని రెడ్డిలు పోలింగ్ కేంద్రంలోకి కండువా వేసుకొని వచ్చిన బీజేపీ నాయకులను నిలదీశారు. కాషాయం కండువాలు ధరించి పోలింగ్ కేంద్రంలో ప్రచారం చేస్తున్నారంటూ వారితో వాగ్వాదానికి దిగారు.దీంతో రెండు పార్టీల నాయకుల మధ్య మాటల యుద్ధం కొనసాగింది. అప్పుడే అక్కడికి వచ్చిన బీజేపీ ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్ ను సైతం కండువాలతో పోలింగ్ కేంద్రాల్లో ప్రచారం చేపడుతున్నారని, ఇది నియమాలకు విరుద్ధమని మహిళ కాంగ్రెస్ నాయకులు బీజేపీ నాయకులు కార్యకర్తలను నిలదీశారు. ఎమ్మెల్యేకు ఒక రూలు, మాకు ఒక రూల్ ఉంటుందా అని ప్రశ్నించారు. కండువాలతో పోలింగ్ కేంద్రాలకు రావడం సమంజసం కాదని పేర్కొనగా, వాటిపై పార్టీ గుర్తులు లేనని బీజేపీ నాయకులు వాదన చేశారు. బీజేపీ పార్టీ రంగు కాషాయ కండువాలు ధరించడం ప్రచారం కిందికే వస్తుందని మహిళా నాయకురాలు ఆరోపించారు.వెంటనే కండువాలు తొలగించాలని సూచించడంతో బీజేపీ నేతలు పోలింగ్ కేంద్రం నుంచి బయటకు వెళ్లారు. ఇందులో ఎమ్మెల్యే పాయల శంకర్ ను కండువాలతో రావడం కరెక్ట్ కాదు అని మహిళా నాయకులు ఆందోళన చేయడంతో పోలింగ్ కేంద్రం నుంచి వారు వెళ్లిపోవలసి వచ్చింది. ఇది గమనించిన స్థానికంగా ఉన్న పోలీసులు ఆందోళన ఉద్రిక్తం కాకుండా ఇరు వర్గాల వారిని సద్దుమణిగింప చేశారు.



## నోటు తీసుకొని ఓటు వేసి ప్రశ్నించే హక్కును కోల్పోవద్దు-డాక్టర్ రాజలింగం మోతె



మందమర్రి టౌన్, మే 12, సూర్య మేజర్ న్యూస్.

ఎన్నికల్లో నోటు తీసుకొని ఓటు వేస్తే ప్రభుత్వ పాలకులను ప్రశ్నించే హక్కును కోల్పోవద్దని, ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ప్రతి పౌరుడికి ఎంతో పవిత్రమైనదని, దానిని వ్రజాయుధంగా మార్చుకోవాలని తెలంగాణ బలహీన వర్గాల సంక్షేమ సంఘం అధ్యక్షుడు డాక్టర్ రాజలింగం మోతె ఆదివారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వార్థ రాజకీయ నాయకులు ప్రజలను డబ్బు, మద్యం పలు ప్రలోభాలకు గురి చేస్తున్నారని, ఓటర్లు చిన్నచిన్న ప్రలోభాలకు ఆకర్షితులై ఓటును అమ్ముకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సమాజంలో సాంఘిక, ఆర్థిక, రాజకీయ సమానత్వాన్ని సాధించాలన్న, ప్రజల జీవితాలు, తలరాతలు మారాలన్న ప్రతి ఒక్కరూ విజ్ఞతతో ఓటు వేసి సరైన పాలకులను ఎన్నుకోవడం మార్గమని సూచించారు. ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలంటే నోటుకు ఓటును అమ్ముకోకుండా ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును తప్పకుండా వినియోగించుకోవాలని సూచించారు.

## రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలోని పోలింగ్ కేంద్రాలను సందర్శించిన సీపీ

బెల్లంపల్లి టౌన్ ఏప్రిల్ 13 సూర్య మేజర్ న్యూస్

రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్, ఐజి రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి జిల్లా మంథని నియోజకవర్గంలోని మంథనిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, రామగుండం నియోజకవర్గం గోదావరిఖని లోని సింగరేణి ట్రైనింగ్ సెంటర్ వి టి సి, పెద్దపల్లి నియోజకవర్గం పరిధిలోని పెద్దపల్లి పట్టణం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని, మంచిర్యాల జిల్లాలోని చెన్నూర్ నియోజకవర్గం లోని మావోయిస్టు ప్రభావిత ప్రాంతం కోటపల్లి పోలీస్ స్టేషన్ పరిధి పంగిడి సోమారం లోని స్కూల్, చెన్నూర్ పట్టణ కేంద్రం లోని ప్రభుత్వ స్కూల్, బెల్లంపల్లి నియోజకవర్గం లోని బెల్లంపల్లి పట్టణంలోని బజారు ఏరియా లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను, రామన్ పల్లి వద్ద ఉన్న అంతరాష్ట్ర సరిహద్దు చెక్ పోస్ట్ ను పోలీస్ అధికారులతో కలిసి సందర్శించి, విధి నిర్వహణలో ఉన్న అక్కడి పోలీస్ అధికారులకు, సిబ్బందికి ఎన్నికల నిర్వహణ, పోలింగ్ తరువాత పోలింగ్ పరికరాలను కౌంటింగ్ కేంద్రాలకు తరలింపు గురించి పలు ఆదేశాలు సూచనలు చేశారు.ఈసందర్భంగా సీపీ మాట్లాడుతూ.రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలో పోలింగ్ అనేది ప్రశాంతమైన వాతావరణంలో జరుగుతున్నాయి. ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించేందుకు ఎలాంటి అవాంఛనియా సంఘటనలు, గోడవలు జరగకుండా పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేయడం జరిగింది. ప్రజలు అందరు పోలీస్ వారి సూచనలు పాటిస్తూ పోలీస్ వారికీ సహకరించడం జరుగుతుంది. ప్రజలు అందరు వచ్చి తమ ఓటు హక్కును స్వేచ్ఛాయుతంగా వినియోగించుకోవాలి పోలీస్ సిబ్బంది వారికి భద్రత కల్పిస్తూ, పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టడం జరిగింది అని సీపీ తెలిపారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలలోసెల్ ఫోన్ సిగ్నల్ లేని ప్రాంతాలలో సాటిలైట్ ఫోన్ లను ఉపయోగించడం జరుగుతుంది, ప్రాణహిత పరివాహక ప్రాంతంలో, ఫెర్రి పాయింట్స్ వద్ద, పోలింగ్ బూత్ ప్రాంతాలలో డ్రోన్ కెమెరా తో నిరంతర పర్యవేక్షణ, నిఘా కొనసాగుతుందని, స్పెషల్ పార్టీ, గ్రేహౌండ్స్ పార్టీ లతో ఏరియా డామినేషన్, కూబింగ్ లు నిర్వహించడం జరుగుతుంది అని సీపీ తెలిపారు.సిపి వెంట స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు గోదావరిఖని ఏసీపీ రమేష్ , జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు, బెల్లంపల్లి ఏసీపీ రవి కుమార్, మంచిర్యాల ఏసీపీ ప్రకాష్, టాస్క్ ఫోర్స్ ఏసీపీ మల్లారెడ్డి, గోదావరిఖని 1 టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్ర సేన్, మంథని సీఐ వెంకటేశ్వర్లు, పెద్దపల్లి సీఐ కృష్ణ, చెన్నూర్ రూరల్ సీఐ సుధాకర్, చెన్నూర్ టౌన్ సీఐ రవీందర్, బెల్లంపల్లి టౌన్ ఇన్స్పెక్టర్ దేవయ్య, రూరల్ సీఐ అఫ్జలొద్దీన్ ,ఎస్ఐ లు పాల్గొన్నారు.



పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్న రామగుండం సిపి

## పోలింగ్ కేంద్రానికి కదలని ఓటర్

### - గ్రామాలకు కదిలిన అధికారులు



కడెం,మే 13, సూర్య మేజర్ న్యూస్ :

ఐదేళ్లకు ఒకసారి వచ్చే ఎన్నికల ద్వారా తమకు నచ్చిన ప్రభుత్వాన్ని ఎన్నుకునే హక్కును ఓటరుకు రాజ్యాంగం ఇచ్చింది. అయితే ప్రభుత్వాల ఉదాసీనత, అధికారుల, స్థానిక ప్రజా ప్రతినిదులు నిర్లక్ష్యం తో విసుగు పొందిన గ్రామాల ప్రజలు సోమవారం రోజున ఎన్నికల పోలింగ్ కేంద్రాలకు ఓటరులు కదలలేదు. వివరాల్లోకి వెళితే నిర్మల్ జిల్లా కడెం మండలం



అల్లంపల్లి,బాబానాయక్ తండ గ్రామాలకు సరైన రోడ్డు సౌకర్యం లేకపోవడంతో తమ గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పించేంతవరకు తాము ఓట్లు వేయమని సోమవారం రోజున ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు వెళ్లలేదు. అయితే గతంలో అధికారులు, నాయకులు తమ గ్రామానికి రోడ్డుకు సౌకర్యం కల్పిస్తామని హామీలు ఇచ్చి మర్చిపోయారనీ గ్రామస్తులు ఆరోపించారు. రెండు గ్రామాలు కలిసి దాదాపు 15 వందల మంది ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు రాకపోవడంతో సంబంధిత అధికారులు జిల్లా అధికారులకు తెలపడంతో వెంటనే స్పందించిన జిల్లా అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్,ఏఎస్పీ సూర్యనారాయణ, ఇన్చార్జ్ డిఎస్పి రమణమూర్తి, గ్రామానికి చేరుకొని గ్రామస్తుల రోడ్డు సమస్యను వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో గ్రామస్తులు ఆందోళన విరమించి మధ్యాహ్నం రెండు గంటలకు పోలింగ్ కేంద్రాలకు వెళ్లి ఓటును వినియోగించుకున్నారు. ఈ కార్యక్రమంలో కడెం తాసిల్దార్ సుజాత,ఎంపీడీవో అరుణ ఎన్నికల అధికారులు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్లను ఆకట్టుకుంటున్న మోడల్ పోలింగ్ కేంద్రం



నిర్మల్ ,మే 13, సూర్య మేజర్ న్యూస్

నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఈద్గాం కాలనీలోని ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటుచేసిన మోడల్ పోలింగ్ కేంద్రం ఓటర్లను ఆకట్టుకుంది. పోలింగ్ కేంద్రంలో ఓటు వేసేందుకు వచ్చే ఓటర్లు వచ్చే దారిలో గ్రీన్ మ్యాట్, కేంద్రంలో లోపల మామిడి తోరణాలతో అలంకరించారు. మోడల్ పోలింగ్ కేంద్రాన్ని అందంగా తీర్చి దిద్దిన ఎన్నికల అధికారులను అందుకు సహకరించిన సిబ్బందిని పలువురు ప్రశంసలతో అభినందించారు.

## వేగవంతమైన పునరుద్ధరణ పనులతో అంతరాయం లేని విద్యుత్ సరఫరా

### - విద్యుత్ శాఖ ఆసిఫాబాద్ సూపరింటెండెంట్ ఇంజనీర్ వాసుదేవ్





ఆసిఫాబాద్ ప్రతినిధి 13 మే సూర్య మేజర్ న్యూస్

నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్ పరిధిలోని ఆసిఫాబాద్ సర్కిల్ పరిధిలో కురిసిన అకాల వర్షాలు, ఈదురు గాలుల కారణంగా ఏర్పడిన విద్యుత్ సరఫరా అంతరాయాన్ని వేగవంతమైన పునరుద్ధరణ పనులతో పరిష్కరించడం జరిగిందని విద్యుత్ శాఖ ఆసిఫాబాద్ సూపరింటెండెంట్ ఇంజనీర్ వాసుదేవ్ తెలిపారు. అకాల వర్షాలు, గాలులతో చెట్లు విద్యుత్ తీగలపై పడి 33 కెవి ఫీడర్, 11 కెవి ఫీడర్ పరిధిలో 22 స్థంబాలు, 2 ట్రాన్స్ఫార్మర్లు నేలకొరిగాయాయని, 59 ఇన్సులేటర్లు దెబ్బతిన్నాయని, 6 లైన్లు తెగి కింద పడ్డాయని, సోమవారం జరిగిన లోక్ సభ ఎన్నికల పోలింగ్ కార్యక్రమంలో ఎటువంటి విద్యుత్తు అంతరాయం లేకుండా విద్యుత్ పునరుద్ధరణ పనులు యుద్ధప్రాతిపదికన చేపట్టి అన్ని ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా పునరుద్ధరించామని తెలిపారు. ఆకాల వర్షాల ప్రభావం మొదటగా చూపేది విద్యుత్ శాఖ పైనేనని, రాత్రి కురిసిన వర్షాలకు విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది సమన్వయంతో యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరణ పనులు చేపట్టి ఎక్కడ అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా అందించగలిగామని, ఈ విజయంలో ఉద్యోగులు అహర్నిశలు శ్రమించారని, వారి కృషి ఎనలేనిదని అభినందించారు. విద్యుత్ శాఖ సి.ఎం.డి. కర్నాటి వరుణ్ రెడ్డి కార్పొరేట్ కార్యాలయం నుండి లోడ్, విద్యుత్ సరఫరా మానిటరింగ్ చేస్తూ ప్రతి ఒక్క సర్కిల్ ఎస్.ఈ., డి.ఈ. లతో మాట్లాడి మార్గదర్శనం చేస్తూ ఎన్నికలు సజావుగా సాగేందుకు కృషి చేశారని తెలిపారు. అనుక్షణం వినియోగదారులకు అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా అందించడానికి సమాలోచనలు చేస్తూ, ఇంజనీర్లకు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండేటట్లు సూచనలు అందిస్తూ కంకణ బద్ధులై అహర్నిశలు పని చేస్తున్నారని తెలిపారు. ప్రతి సర్కిల్ పరిధిలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని, 24/7 పర్యవేక్షణ ఉంటుందని, విద్యుత్ సంబంధిత సమస్యలు, ఫిర్యాదులు తెలియజేయడానికి టోల్ ఫ్రీ నెంబరు.1800 425 0028 / 1912 లలో సంప్రదించవచ్చని తెలిపారు.

## పోలింగ్ కేంద్రాల వద్ద భారీ బందోబస్తు

నిర్మల్ ,మే 13, సూర్య మేజర్ న్యూస్

పార్లమెంట్ ఎన్నికల ప్రక్రియ నిర్మల్ జిల్లా వ్యాప్తంగా ప్రశాంతంగా కొనసాగుతోంది. ఈ మేరకు నిర్మల్ జిల్లా ఎస్పీ జానకి షర్మిల ఆధ్వర్యంలో పోలింగ్ కేంద్రాల వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.పట్టణంలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో, పోలింగ్ పరిసరాల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ఉండేందుకు పారా మిలిటరీ బలగాలను మోహరించారు.

